మొంతం దిగాడు. బ్రష్, పేస్ట్ కోసం 'విజయా' అని పిలవబోయి నోరు నొక్కుకుని అయిదునిమిషాలు శ్రమపడి వెదికాడు. స్నానానికి నీళ్ళు దగ్గర్నుంచి ఆఫీసు ఫైలు వరకు అన్నీ స్వయంగా చూసుకునే సరికి ఆఫీసుకి మామూలు వేళే అయింది. విజయ కూడా భర్త దరిదాపులకి కూడా రాకుండా జాగ్రత్త పడుతూ తిరుగుతోంది.


మూడు రోజులు గడిచినా ఇద్దరిలో ఏ ఒక్కరూ తగ్గి ముందుకు అడుగు వెయ్యలేదు. మొదట్లో 'ఏడాకుల' మాట కోపంతో, ఆవేశంతో అని ఉంటాడనుకుని బెట్టుగానే ఉండిపోయింది విజయ. కాని క్రితం రాత్రి తల్లితో భానుమూర్తి మాటలు విన్న దగ్గర్నుంచి మనసులో కలత పడసాగింది. రాత్రి ఆలస్యంగా రావటానికి తల్లికి సంజాయిషీ ఇస్తున్నాడు.

'స్నేహితొకడు కలిశాడమ్మా! నాతో పాటు బి. యల్. చదివాడు. తర్వాత ఎమ్. ఎల్. కూడా పాసయి ఇప్పుడు గవర్నమెంటు లాయరుగా ఉంటున్నాడుట. మాట్లాడుతూ కూర్చుంటే సమయమే తెలియలేదు. ఇంకెన్నాళ్ళకో రేపు వెళ్ళి పోతాడు.' మూడురోజుల్నుంచి అదే వరస! ఆ స్నేహితుడు స్నేహితుడితో అంతా గంటల తరబడి బాతాఖానీ వేసుకోటానికి ఏముంటాయి విశేషాలు? ఆలోచిస్తున్న కొద్దీ విజయ మనసులో ఆందోళన 'ఇంతై వటుడింతై' అన్నట్టు పెరిగి పోయింది. మర్నాడు హఠాత్తుగా ఆఫీసుకి సెలవు పెట్టాడు భానుమూర్తి. అయినా పదింటికే భోజనం చేసి 'అలా కోర్టువైపు వెళ్ళొస్తాను! కొంచెం పని ఉంది.' అని తల్లితో చెప్పి వెళ్ళాడు. గది గుమ్మంలో నిల్చుని ఆ మాటలు విన్న విజయ మనసులో అనుమానం ధృవపడింది. వివర్ణమైన ముఖం అత్తయ్య కంట పడకుండా గదిలో దూరి తలుపులు మూసుకుంది.

మూర్తి పెట్టుబడి ఆమెకి బాగా తెలుసు. బి. ఏ. పాసయి బి. యల్.లో చేరగానే తనని కాపురానికి తీసుకు వెళ్ళలేదు. తండ్రి పెట్టుబడి మీద బలవంతగా చదివానని తెలియక తనకు తానే వద్దాననుకుని మురిసిపోయాడు. 'నీవలా సరదా పెట్టబట్టే నేను చదవగలిగాను కజ్జీ!' అంటూ మెచ్చుకున్నాడు.

ఆ సంతోషంలో తను మామూలుగా


**పాత తరహా వైద్యాలెందుకు మైక్రోఫైన్ 'ఆస్ప్రో' బాధను ఎంతో త్వరగా తగ్గించేటప్పుడు.**





ఆయింట్‌మెంటులు, పూతలు, మామూలు బిళ్ళలూ—ఇవన్నీ పాత తరహావి. అవి పని చెయ్యటానికి ఎంతో కాలం తీసుకుంటాయి. అంతకాలమూ మీరు బాధను అనుభవించాల్సివస్తుంది. ఏమాత్రం తలనొప్పి గాని, ఇతర నొప్పులు గాని కనిపించగానే మైక్రోఫైన్ 'ఆస్ప్రో' తీసుకుంటాను. అంతే! నొప్పి చిటికెలో తగ్గిపోతుంది.

నొప్పిని తగ్గించేటందుకు మైక్రోఫైన్ 'ఆస్ప్రో' శాస్త్రీయమైన ఆధునిక నివారణ. 'మైక్రోఫైన్' అంటే ప్రతి 'ఆస్ప్రో' బిళ్ళ 150 మిలియన్ల అతి సూక్ష్మమైన అణువులను కలిగి ఉండటం. ఈ అణువులు అతి త్వరగా కరుగుతాయి, ఇముడుతాయి, అంత త్వరగానూ నొప్పిని తగ్గిస్తాయి. మీకు సత్వర నివారణ కలిగించేటందుకు మైక్రోఫైన్ 'ఆస్ప్రో' మామూలు బిళ్ళలకంటె రెట్టింపు త్వరగా పనిచేస్తుంది.

అనవసరంగా బాధను అనుభవించకండి—మైక్రోఫైన్ 'ఆస్ప్రో'ను తీసుకోండి.

మైక్రోఫైన్ 'ఆస్ప్రో'ను—నొప్పి • తలనొప్పి • ఫ్లూ • ఒళ్ళు నొప్పులు • జలుబు • కీళ్ళనొప్పులు • గొంతునొప్పి • పంటినొప్పులకి వాడండి.

మోతాదు: పెద్దవారికి రెండు బిళ్ళలు. అవసరమైతే మళ్ళీ వేసుకోండి. పిల్లలకూ ఒక బిళ్ళ లేక మీ డాక్టరు సలహాననుసరించి వేసికొనవలెను.




నెమ్మదిగా నివారించును
బిళ్ళలోని పెద్ద అణువులు నెమ్మదిగా ఇముడుతాయి. నొప్పి తగ్గటానికి చాలాసేపు పడుతుంది. కనుక అంతసేపూ మీరు బాధ పడాల్సి వస్తుంది




శీఘ్రముగా నివారించును
బిళ్ళలోని చిన్న అణువులు త్వరగా ఇముడుతాయి. బాధాకూలమును త్వరగా చేరుకుంటాయి, కనుక త్వరగా నొప్పిని తగ్గిస్తాయి.



**నొప్పిని అతిశీఘ్రంగా తొలగించడానికి ఆస్ప్రో మాత్రమే మైక్రోఫైన్ చేయబడినది.**

నికోలస్ (N) తయారీ

A.G.49 (5) TL

